**PRESS MONITOR**

Publication : Andhra Prabha
Edition : Hyderabad
Date : February 22, 2017

# మార్కెట్‌లోకి హిండ్‌వేర్ కూలర్లు

- అత్యున్నత శ్రేణి ఎయిర్ కూలర్లు ఆవిష్కరణ
- వినియోగదారుల ఆదరణ పొందే సరికొత్త మోడళ్ళు
- హెచ్ఎస్ఐఎల్ లిమిటెడ్ వీసీఎండీ సందీప్ సొమానీ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** శానిటరీవేర్ మార్కెట్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా పేరున్న హిండ్‌వేర్ బ్రాండ్ ప్రమోటర్ హెచ్ఎస్ఐఎల్ లిమిటెడ్ సరికొత్త గృహోపకరణాలను రూపొందించి మార్కెట్లోకి ఆవిష్కరించింది. పధ్నాలుగు నమూనాల్లో రూపొందించిన ఎయిర్‌కూలర్లను మంగళవారం హైదరాబాద్‌లో సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సొమానీ భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కన్స్యూమర్ ఉత్పత్తుల విభాగాన్ని బలోపేతం చేసేందుకే అత్యున్నత శ్రేణిలో కలర్‌ఫుల్ ఎయిర్ కూలర్లను ఆవిష్కరించామన్నారు. 18 లీటర్ల నుంచి 100 లీటర్ల నీటి సామర్థ్యం కలిగివున్న, రిమోట్ కంట్రోల్‌తో ఆపరేట్ చేయగలిగిన ఈ కూలర్లు రకరకాల రంగుల్లో ఆకర్షణీయంగా అందుబాటులో ఉన్నాయన్నారు. వృద్ధిచెందిన ఎయిర్ కూలర్ మార్కెట్ ప్రస్తుతం రూ.3600 కోట్లుగా ఉందన్నారు. 2014-2017 మధ్యకాలంలో 16శాతం సీఏజీఆర్ వృద్ధిని సాధించామన్నారు. ప్రస్తుతం ఆవిష్కరించిన ట్రెండీ కూలర్స్




ధరలు రూ.8,990 నుంచి రూ.17,990 వరకు అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ఎస్ఐఎల్ లిమిటెడ్ కన్స్యూమర్ విభాగం ప్రెసిడెంట్ రాకేష్ కౌల్ మాట్లాడుతూ, గత ఏడాది మార్చిలో ఎయిర్‌కూలర్స్‌ను జాతీయ స్థాయిలో లాంఛనంగా ప్రారంభించామన్నారు. ప్రస్తుతం అనేక ఫ్యూచర్లతో కూడిన అత్యున్నత శ్రేణి రిమోట్ కంట్రోల్ ఎయిర్ కూలర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు.

ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంలో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ తదితర ఆన్‌లైన్ మార్కెట్లలో ఈ సరికొత్త కూలర్లను వినియోగదారులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అలాగే మల్టీ బ్రాండెడ్ షోరూమ్‌లైన బ్రిక్-ఎన్-మోర్టార్, రిలయన్స్ డిజిటల్, వాల్‌మార్ట్, స్పెన్సర్స్, మెట్రో హోల్‌సేల్ తదితర మార్కెట్లలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.